క్లుప్తంగా

నాస్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి



మాట్లాడుతున్న డీఈవో జగన్మోహన్‌రెడ్డి

జగిత్యాల: నాస్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని డీఈవో జగన్మోహన్‌రెడ్డి అన్నారు. మంగళవారం టీచర్స్ భవన్‌లో ఫీల్డ్ ఇన్వెస్టిగేటర్లతో నిర్వహిస్తున్న శిక్షణ శిబిరంలో పాల్గొన్నారు. ఈసందర్భంగా మాట్లాడుతూ, రాబోయే డిసెంబర్ 4న నిర్వహించే జాతీయ సాధన సర్వే 2024లో భాగంగా 3,6,9 తరగతుల విద్యార్థులకు నిర్వహించే నాస్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో సెక్టోరియల్ అధికారులు కొక్కుల రాజేశ్, సత్యనారాయణ, దేవేందర్, శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి

జగిత్యాలరూరల్: ఐకేపీ కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలని అడిషనల్ కలెక్టర్ బీఎస్.లత అన్నారు. మంగళవారం జగిత్యాల అర్బన్ మండలం తిప్పన్నపేట ఐకేపీ కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి మాట్లాడారు. తేమ శాతం వచ్చిన ధాన్యాన్ని వెనువెంటనే తూకం వేయాలని, ధాన్యం విక్రయించిన రైతుల వివరాలను ఎప్పటికప్పుడు డాటా నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు.

పారిశుధ్య కార్మికులు బాధ్యతగా పనిచేయాలి



పనులు పరిశీలిస్తున్న చైర్‌పర్సన్ జ్యోతి

జగిత్యాల: పారిశుధ్య కార్మికులు బాధ్యతగా పనిచేయాలని మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతి అన్నారు. మంగళవారం బీట్ బజార్‌లోని పారిశుధ్య పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, పారిశుధ్య కార్మికులంతా ఉదయం 6 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు బాధ్యతగా పనిచేయాలని సూచించారు. కార్యక్రమంలో కమిషనర్ చిరంజీవి, కౌన్సిలర్ గంగసాగర్, శానిటేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

మున్సిపల్‌లో ప్రజాదర్బార్

ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రజాదర్బార్ నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతి అన్నారు. మంగళవారం13 మంది దరఖాస్తు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వెంటనే సమస్యలు పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.

రౌడీ షీటర్లు సత్ప్రవర్తనతో మెలగాలి



కౌన్సెలింగ్ ఇస్తున్న పోలీసులు

కోరుట్ల/మెట్‌పల్లిరూరల్: రౌడీ షీటర్లు అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండి, సత్ప్రవర్తనతో మెలగాలని మెట్‌పల్లి డీఎస్పీ రాములు అన్నారు. కోరుట్ల,మెట్‌పల్లి పోలీస్ స్టేషన్లలో మంగళవారం రౌడీ షీటర్లతో సమావేశం నిర్వహించారు. చట్ట విరుద్ధ పనులు చేయవద్దని రౌడీ షీటర్లకు సూచించి, వారి వివరాలు నమోదు చేసుకున్నారు. వారిపై నిఘా పెంచే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో సీఐ సురేశ్ బాబు,కోరుట్ల సర్కిల్ ఎస్సైలు, పోలీసులు పాల్గొన్నారు.

వ్యాస రచనతో విద్యార్థుల్లో సృజనాత్మకత

మల్యాల: వ్యాస రచన పోటీలతో విద్యార్థుల్లో సృజనాత్మకత వెల్లివిరుస్తుందని ఎంఈవో జయసింహా రావు అన్నారు.మండల కేంద్రంలోని ఎమ్మార్సీలో మంగళవారం ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. విజేతలు కె.సమన్విత, బి.అక్షిత, సీహెచ్.సాత్వికలకు బహుమతులు అందజేశారు. వెంకటేశ్వర చారి, రాజయ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ బ్యాగులు విక్రయించిన వారికి జరిమానా

ధర్మపురి: ప్లాస్టిక్‌ను విక్రయించిన వారికి జరిమానా విధిస్తామని మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ హెచ్చరించారు. పట్టణంలోని పలు దుకాణాల్లో మంగళవారం కమిషనర్ ఆధ్వర్యంలో తనిఖీలు చేపట్టారు. ప్లాస్టిక్ గ్లాసులు, కవర్లు తదితర వస్తువులు విక్రయిస్తున్న వారికి జరిమానా విధించారు. కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ గంగాధర్, పాల్గొన్నారు.

ఘనంగా రాజ్యాంగ దినోత్సవం

జగిత్యాల/జగిత్యాలటౌన్/జగిత్యాలరూరల్/ కోరుట్ల/మల్యాల/కథలాపూర్/మేడిపల్లి/పెగడపల్లి/ఇబ్రహీంపట్నం: భారత రాజ్యాంగ దినోత్సవాన్ని జిల్లా వ్యాప్తంగా మంగళవారం దళిత సంఘాలు, వివిధ పార్టీల నాయకులు, అధికారులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి, నివాళులర్పించారు. అన్నివర్గాల సంక్షేమం కోసం రచించిన రాజ్యాంగంతో అట్టడుగువర్గాల అభ్యున్నతికి రిజర్వేషన్లు ఎంతగానో ఉపయోగపడుతున్నాయన్నారు.



రాజ్యాంగ ప్రతిజ్ఞ చేస్తున్న ఎస్పీ, పోలీసు అధికారులు



కోరుట్ల: రాజ్యాంగ పుస్తకం ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే



వెల్గటూర్‌లో ప్రతిజ్ఞ చేయిస్తున్న అదనపు కలెక్టర్ గౌతమ్‌రెడ్డి



నివాళి అర్పిస్తున్న చైర్‌పర్సన్ జ్యోతి



అల్లీపూర్‌లో ప్రతిజ్ఞ చేస్తున్న ఎమ్మెల్యే



జగిత్యాల కళాశాలలో ప్రతిజ్ఞ చేస్తున్న విద్యార్థులు



కొమటికొండాపూర్ లో ప్రతిజ్ఞ చేయిస్తున్న ఆర్డీవో

ఇచ్చిన హామీలు తప్పక నెరవేర్చుతాం

• ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్



అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న ప్రభుత్వ విప్

ధర్మపురి : ఎన్నికల సమయంలో ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీలతో పాటు నియోజకవర్గ ప్రజలకిచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం తప్పక నెరవేరుస్తుందని ధర్మపురి ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ అన్నారు. ప్రజా పాలన ప్రజా విజయోత్సవాల్లో భాగంగా మండలంలోని పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం మాట్లాడుతూ .. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టి సంవత్సరం పూర్తి చేసుకుందని ప్రజలు అందించిన ఈ అధికారానికి ప్రజా పాలనగా పేరు పెట్టామన్నారు. ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీలు సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలో తప్పక అమలవుతాయన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటి చైర్‌పర్సన్ చిలుముల లావణ్య, వైస్ చైర్మన్ సంగ నర్సింహులు, ఆయా గ్రామాల మాజీ సర్పంచులు, నాయకులు తదితరులున్నారు.

పెగడపల్లి: వారంలో ఐదు రోజులు నియోజకవర్గ ప్రజలకు అందు బాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పని చేస్తున్నట్లు ధర్మపురి ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మన్‌కుమార్ అన్నారు. పెగడపల్లి మండలంలోని పలు గ్రామాల్లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు.

అభివృద్ధి, సంక్షేమం ప్రభుత్వానికి రెండు కళ్లు

వెల్గటూర్ : అభివృద్ధి సంక్షేమం ప్రభుత్వానికి రెండు కళ్లని ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. ఎండపల్లి మండలంలో సూరారం నుండి గోపాల్‌రావుపేట వరకు బీటీ రోడ్డు, బ్రిడ్జి నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.

కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ గోపిక, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు శైలేందర్‌రెడ్డి, మాజీ సింగిల్‌విండో చైర్మన్ గోపాల్‌రెడ్డి,అధికారులు,నాయకులు పాల్గొనారు.

ధర్మపురి : ధర్మపురి పట్టణంలో మంగళవారం భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ హాజరై రాజ్యాంగ నిర్మాత బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ చిలుముల లావణ్య లక్ష్మణ్, నాయకులు పాల్గొన్నారు.

నేత్ర వైద్య శిబిరం అభినందనీయం



మాట్లాడుతున్న ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి

రాయికల్: నిరుపేదలకు నేత్రవైద్య శిబిరం నిర్వహించడం అభినందనీయమని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి అన్నారు. మండలంలోని అల్లీపూర్‌లో జగిత్యాల లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత నేత్ర వైద్య శిబిరానికి హాజరై మాట్లాడారు. 130 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి, 85 మందిని ఆపరేషన్ కోసం ఎంపిక చేశారు. కార్యక్రమంలో ప్రోగ్రాం చైర్ పర్సన్ తంగెళ్ల రమేశ్, లయన్స్‌క్లబ్ జగిత్యాల అధ్యక్షుడు తాటిపాముల వినోద్, ప్రధాన కార్యదర్శి శంకర్, కోశాధికారి గుండేటి గంగాధర్, గ్రామ నాయకులు పాల్గొన్నారు.

చెక్కులు పంపిణీ



చెక్కు అందిస్తున్న ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్

కోరుట్ల: పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ లబ్ధిదారులకు మంగళవారం చెక్కులు పంపిణీ చేశారు.గల్ఫ్ బాధిత కుటుంబాలకు ప్రొసీడింగ్ పత్రాలు అందించారు. కులాంతర వివాహం చేసుకున్న నాలుగు జంటలకు రూ. 10 లక్షల విలువ చేసే చెక్కులను అందించారు. కార్యక్రమంలో హరి చరణ్ రావు, బీఆర్ఎస్ మండలఅధ్యక్షుడు దారిశెట్టి రాజేష్,నాయకులు పాల్గొన్నారు.

బ్రహ్మకుమారీ చారిటీస్‌కు..

కోరుట్ల రూరల్: మండలంలోని కల్లూర్‌లో ఈశ్వరీయ బ్రహ్మకుమారీ చారిటీస్ భవన నిర్మాణం కోసం ఎంపీ కేఆర్ సురేశ్ రెడ్డి నిధులు రూ. 3 లక్షల ప్రొసీడింగ్ పత్రాలు అందించారు.

భారత రాజ్యాంగానికి ప్రత్యేక గుర్తింపు

• జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్



అంగన్‌వాడీ భవనానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే

జగిత్యాలరూరల్: భారత రాజ్యాంగానికి ప్రత్యేక గుర్తింపు ఉందని ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ అన్నారు. మంగళవారం జగిత్యాల రూరల్ మండలం అంతర్గాం ఒడ్డెరకాలనీలో ప్రజాపాలన విజయోత్సవాలు, పంచాయతీరాజ్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మోతెలో రూ.12 లక్షలతో నిర్మించే అంగన్‌వాడీ భవన నిర్మాణానికి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో నిరుపేదలందరికీ సంక్షేమ పథకాలు అందించాలనే లక్ష్యంతోనే సీఎం రేవంత్‌రెడ్డి కృషి చేస్తున్నారన్నారు. జగిత్యాల నియోజకవర్గానికి ఏడాది కాలంలో రూ.100 కోట్లతో పంచాయతీరోడ్ల నిధులకు మంజూరు ఇచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా సంక్షేమాధికారి డాక్టర్ నరేశ్, ఎంపీడీవో రమాదేవి, తహసీల్దార్ శ్రీనివాస్, రాంమోహన్, డీఈ మిలింద్, నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

కొండగట్టులో ప్రముఖుల పూజలు

కొండగట్టు: జగిత్యాల జిల్లా కొండగట్టు అంజన్నను సీఎంవో ఇంటెలిజెన్స్ విభాగంకు చెందిన అధికారి మహేందర్ రెడ్డి ,అలాగే గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ అధికారులు మంగళవారం దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఈవో రామకృష్ణారావు, అర్చకులు వారి గోత్రనామాలపై వేదమంత్రాలు చదివి, తీర్థప్రసాదాలు అందజేసి సత్కరించారు.

రాష్ట్ర స్థాయి క్యారం పోటీలకు ఎంపిక

కోరుట్ల: కోరుట్ల మున్సిపల్ కార్యాలయ ఉద్యోగిని రజిత రాష్ట్ర స్థాయి వికలాంగుల క్యారం పోటీలకు ఎంపికైంది. అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా జగిత్యాలలో నిర్వహించిన క్రీడా పోటీల్లో పాల్గొని రాష్ట్ర స్థాయి క్యారం పోటీలకు రజిత ఎంపికైంది. ఈ సందర్భంగా రజితను పలువురు అభినందించారు.

పశువులకు షెడ్లు తప్పనిసరి

మెట్‌పల్లిరూరల్: రైతులు ఈజీఎస్‌లో పశువులకు షెడ్ల నిర్మాణం చేసుకోవాలని డీఆర్డీవో పీడీ రఘువరన్ అన్నారు. మెట్‌పల్లి మండలం వేంపేటలో ఈజీఎస్ నిధులతో చేపట్టే పశువుల షెడ్డు నిర్మాణానికి మంగళవారం ఆయన భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద జాబ్‌కార్డు కలిగి ఉన్న రైతులకు,గొర్రెలు,మేకలు పెంపకందారులకు దశలవారీగా ప్రభుత్వం షెడ్లను మంజూరు చేస్తుందన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో రామకృష్ణ,ఏపీవో మహేశ్వర్‌రెడ్డి,ఏపీవో తిరుపతి,కార్యదర్శి అశోక్ పాల్గొన్నారు.

అధికారుల పొలంబాట

సారంగాపూర్: రైతులు వ్యవసాయ పంపుసెట్లు, పరికరాలను నాణ్యమైనవి వాడాలని ఎన్‌పీడీసీఎల్ ఏఈ ప్రవీణ్ అన్నారు. మంగళవారం మండలంలోని కోనాపూర్, పెంబట్ల, సారంగాపూర్‌లో విద్యుత్ శాఖ అధికారులు పొలంబాట నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయ పంపుసెట్ల వద్ద కెపాసిటర్లు తప్పనిసరిగా

సంక్షిప్త వార్తలు

ఏర్పాటు చేసుకోవాలని దీనితో లోవోల్టేజి సమస్య ఉత్పన్నం కాదన్నారు. విద్యుత్‌లో ఏదైనా సమస్య తలెత్తితే 1912 టోల్‌ఫ్రీ నంబరుకు ఫోన్ చేయాలని తెలిపారు. కార్యక్రమంలో రైతులు, విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

కరేజియస్ ప్రిన్సిపాల్స్ కార్యశాలకు ఎంపిక

జగిత్యాల: రాష్ట్రంలోనే అత్యంత ప్రతిష్ఠాత్మకమైన డీలైట్ కంపెనీ హైదరాబాద్‌లో నిర్వహించే కార్యశాల వర్క్‌షాప్‌లో శిక్షణ పొందడానికి జగిత్యాల మహిళ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రామకృష్ణ ఎంపికయ్యారు.ఈ శిక్షణ కార్యక్రమం నేటి నుంచి 29 వరకు ఉంటుందని తెలిపారు. దీనికి కళాశాల ప్రిన్సిపాల్ రామకృష్ణ ఎంపిక కావడంపై పట్ల వైస్ ప్రిన్సిపల్ ప్రమోద్, అధ్యాపకులు హర్షం వ్యక్తం చేశారు.

న్యాయవాదులపై దాడులు సహించబోం

మెట్‌పల్లిరూరల్:న్యాయవాదులపై దాడులు చేస్తే సహించేదిలేదని మెట్‌పల్లి బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పుప్పాల లింబాద్రి అన్నారు.మెట్‌పల్లి పట్టణంలోని సబ్‌కోర్టు ముందు న్యాయవాదులు మంగళవారం నిరసన వ్యక్తం చేశారు. నిజామాబాద్‌కు చెందిన ఖాసీం అనే న్యాయవాదిపై కొందరు దాడులు చేయడాన్ని ఖండిస్తున్నమన్నారు. న్యాయవాదుల రక్షణ చట్టం చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో న్యాయవాదులు రాంబాబు,వేణుగోపాల్,శ్రీనివాస్, వెంకటనర్సయ్య,రాజీమహ్మద్, యుద్ధవీర్,వెంకటేశ్వర్లు,దయాకర్, లక్ష్మారెడ్డి,మోహన్‌రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

కల్లెడ పశువైద్యాధికారిగా వాసు పావని

జగిత్యాల: కల్లెడ ప్రాథమిక పశువైద్య కేంద్రం పశువైద్యాధికారిగా డాక్టర్ వాసు పావని నియమితులయ్యారు. మంగళవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆమెకు పశువైద్యశాల అసిస్టెంట్ డైరెక్టర్ మదన్‌మోహన్‌రావు, వెటర్నరి లైవ్‌స్టాక్ ఆఫీసర్ కందుకూరి పూర్ణచందర్, లైవ్‌స్టాక్ అసిస్టెంట్ రవీందర్ అభినందనలు తెలిపారు.

ప్రతిభావంతులైన క్రైస్తవులకు సత్కారం

జగిత్యాల: క్రిస్మస్ సంబరాల్లో భాగంగా వివిధ రంగాలైన సామాజిక రంగం, విద్యారంగం, వైద్య, సాహిత, కళ, క్రీడారంగాల్లో ఉత్తమ సేవ, ప్రతిభ కనబర్చిన క్రైస్తవ వ్యక్తులను, సంస్థలు రాష్ట్ర ప్రభుత్వం సత్కరిస్తుందని జిల్లా మైనార్టీ సంక్షేమాధికారి ఆర్ఎస్.చిత్రు తెలిపారు. ఆసక్తి గల వారు దరఖాస్తులను వచ్చే నెల 5వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవాలన్నారు. మిగతా వివరాలకు 040-23391067 సంప్రదించాలని కోరారు.

ఆయిల్‌పామ్ తోట సందర్శన

గొల్లపల్లి: మండల కేంద్రంలోని రైతు సుధాకర్‌రెడ్డి ఆయిల్‌పామ్ తోటను వ్యవసాయ శాఖ అధికారులు కాసారపు అశ్విని, సంధ్య, శివలీల, గంగాధర్ మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయిల్ ఫామ్ తోటలో మొక్కజొన్నను అంతరపంటగా సాగుచేయడంపై పలు సూచనలు చేశారు కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

సర్వే ఆన్‌లైన్ వేగవంతం చేయాలి



ఆన్‌లైన్ నమోదును పరిశీలిస్తున్న డీఆర్‌డీవో

ఇబ్రహీంపట్నం: సమగ్ర కుటుంబ సర్వే ఫారాలను ఆన్‌లైన్‌లో నమోదు వేగవంతం చేయాలని డీఆర్‌డీవో, డీపీవో, మండల ప్రత్యేక అధికారి రఘువరన్ అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో డాటా ఎంట్రీ ఆపరేటర్లు చేస్తున్న ఆన్‌లైన్ నమోదును మంగళవారం పరిశీలించారు. అనంతరం పంచాయితీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించి మండలంలో ఆన్‌లైన్‌లో నమోదులో చాలా వెనకబడి ఉన్నామని, వేగవంతం చేయాలని సూచించారు. ఎంపీడీవో చంద్రశేఖర్ పాల్గొన్నారు.



జగిత్యాలటౌన్: పట్టణంలోని చిలుకవాడలోని ఓ ఇంటి పక్క నుంచి వచ్చే నాలా రోడ్డును కలిసే చోటు వద్ద యజమాని గేటు బిగించాడు. బయట వాళ్లకు ఎవరికి కనిపించకుండా గేటు ఏర్పాటు చేసిన సదరు ఇంటి యజమాని తన ఇంటి ముందు నుంచి పోతున్న నాలా మొత్తాన్ని దర్జాగా ఆక్రమించి ఇంటి నిర్మాణం చేపట్టాడు. నాలా ఆక్రమణపై స్థానికులు జిల్లా కలెక్టరుకు ఫిర్యాదు చేసినా బల్దియా అధికారులు స్పందించడం లేదు. వెంటనే చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి
చిరంజీవి, జగిత్యాల బల్దియా కమిషనర్, సెల్ నం.: 9849905877

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్లు: 9705346639, 9440061630, 9705346643

పల్లెల్లో సమస్యల పరిష్కారానికి కృషి

• ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



రోడ్డు పనులకు భూమిపూజ చేస్తున్న ప్రభుత్వ విప్

కథలాపూర్: నియోజకవర్గంలోని పల్లెల్లో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. మండల కేంద్రంలో రూ. 1.30 కోట్లతో చేపట్టనున్న మోడల్‌స్కూల్ రోడ్డు పనులకు, దూలూర్ గ్రామంలో రూ. 85 లక్షలతో నిర్మించనున్న వంతెన నిర్మాణం పనులకు మంగళవారం భూమిపూజ చేశారు. ఈ మోడల్‌స్కూల్, జూనియర్ కళాశాల విద్యార్థులు ఇబ్బందిపడుతున్నారని సీసీ రోడ్డు కోసం నిధులు మంజూరు చేయించినట్లు తెలిపారు. గతంలో తాను ఎమ్మెల్యే కాక ముందే చందుర్తి, కథలాపూర్, రుద్రంగి, కోనరావుపేటలో జూనియర్ కళాశాల మంజూరు చేయించానన్నారు. గత పాలకులు మేడిపెల్లిలో జూనియర్ కళాశాలను తేలేకపోయారన్నారు. నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని, ప్రజలు అండగా ఉండాలన్నారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ పూండ్ర నారాయణరెడ్డి, ప్రిన్సిపాల్ నారాయణ, అనిత, కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు కాయితి నాగరాజు, నాయకులు చెదలు సత్యనారాయణ, తొట్ల అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాపాలనతో గ్రామాలు అభివృద్ధి

• చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే

కొండగట్టు: ప్రజాపాలనతో గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు. కొడిమ్యాల మండలం పూడూరులో నూతన అంగన్‌వాడీ భవనాన్ని మంగళవారం ఎమ్మెల్యే ప్రారంభించి మాట్లాడారు. నిజమైన పల్లెల అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సాధ్యమైందన్నారు. కార్యక్రమంలో నాయకులు రాజ నర్సింగారావు, గడ్డం జీవన్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, చిలువేరి నారాయణ,అనుమండ్ల అజయ్‌రెడ్డి పాల్గొన్నారు.

తారురోడ్డు నిర్మాణానికి ఎమ్మెల్యే శంకుస్థాపన

మల్యాల: మండల కేంద్రం నుంచి గుడిపేట గ్రామానికి వెళ్లే దారిలో తారు రోడ్డు నిర్మాణానికి చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

షూటింగ్‌లకు అనువుగా జగిత్యాల



సినీ నటుడు రఘుబాబుతో స్థానిక ఆర్టిస్టులు

జగిత్యాలటౌన్: జగిత్యాల ప్రాంతం సినిమా షూటింగ్‌లకు అనువుగా ఉందని ఇక్కడ ఎన్నో అద్భుతమైన ప్రదేశాలు తనను ఆకట్టుకున్నాయని సినీ నటుడు రఘుబాబు అన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రానికి చెందిన ప్రముఖ దర్శకుడు రాజ్‌నరేంద్ర నిర్మిస్తున్న చిత్ర షూటింగ్‌లో పాల్గొనేందుకు మంగళవారం జగిత్యాలకు వచ్చిన రఘుబాబును స్థానిక ఆర్టిసులు కలవగా వారితో కాసేపు ముచ్చటించారు. కళాశ్రీఆర్ట్స్ అధినేత గుండేటి రాజు రఘుబాబును శాలువాతో సత్కరించారు. రఘుబాబుతో స్థానికులు ఫొటోలు దిగి సందడి చేశారు. రఘుబాబును కలిసిన వారిలో ఫొటోగ్రాఫర్ జీఎల్ బాబు, నిర్మాతలు విష్ణువర్ధన్, మల్లికార్జున్, నటుడు, న్యాయవాది శ్రీనివాస్‌గౌడ్, కోటగిరి వంశీధర్, బాలముకుందం తదితరులు ఉన్నారు.

కల్లెడలో గుర్తుతెలియని మృతదేహం

జగిత్యాలక్రైం:జగిత్యాలరూరల్ మండలం కల్లెడ శివారులో మంగళవారం రాత్రి గుర్తుతెలియని మృతదేహాన్ని స్థానికులు గుర్తించారు. పోలీసులకు సమాచారం అందడంతో ఘటన స్థలానికి చేరుకుని మృతదేహన్ని పరిశీలించారు. శవం బాగా కుళ్లిపోయి ఉండడంతో పోలీసులు వెనుదిరిగారు.

వాహనం అదుపు తప్పి ఉపాధ్యాయుడికి గాయాలు

సారంగాపూర్: బీర్‌పూర్ ఘాట్‌పై నుంచి ద్విచక్ర వాహనం అదుపుతప్పి లోయలో పడి మంగళవారం ఓ ఉపాధ్యాయుడికి తీవ్రగాయాలయ్యాయి. బీర్‌పూర్ మండలం నర్సింహులపల్లె గ్రామానికి చెందిన గుడిసె రమేశ్ అనే ఉపాధ్యాయుడు సారంగాపూర్ మండలం అర్పపల్లి ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్నాడు. విధులు ముగించుకుని తన ద్విచక్ర వాహనంపై ఇంటికి వెళ్తుండగా బీర్‌పూర్ వైపు ఘాట్ దిగుతున్న సమయంలో ద్విచక్రవాహనం అదుపుతప్పి ఎడమవైపు ఉన్న చిన్నపాటి లోయలో పడిపోయింది. దీంతో రమేష్‌కు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు గుర్తించి ఉపాధ్యాయుడిని జగిత్యాలలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు.

కారు, బైక్ డీ ఇద్దరికి గాయాలు

ధర్మపురి: కారు, బైక్ డీకొని ఒకరికి తీవ్ర గాయాలు కాగా మరొకరికి స్వల్పగాయాలయ్యాయి. మండలంలోని దమ్మన్నపేట గ్రామానికి చెందిన ఇద్దరు యువకులు మంగళవారం ద్విచక్ర వాహనంపై ధర్మపురి వస్తుండగా, పట్టణంలోని మైనార్టీ గురుకుల పాఠశాల మూల మలుపు వద్ద కారు డీ కొట్టడంతో సాయితేజకు తీవ్రగాయాలు కాగా, సిద్దార్థకు స్వల్ప గాయాలయ్యాయి. ఇరువురిని చికిత్స కోసం జగిత్యాల ఏరియా ఆస్పత్రికి తరలించారు.

పాఠశాల తనిఖీ

కోరుట్ల రూరల్: మండలంలోని యూసుఫ్‌నగర్ ఉన్నత పాఠశాలను కలెక్టర్ సత్యప్రసాద్ మంగళవారం తనిఖీ చేశారు. వసతులపై హెచ్‌ఎంను అడిగి తెలుసుకున్నారు. మధ్యాహ్న భోజనం సరిగా లేకపోవటంతో హెచ్‌ఎం నరేశంపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు.